క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, అధికారులు

కామారెడ్డి, మార్చి 13 : రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ అన్నారు. జిల్లా కలెక్టర్లు, ఈఆర్‌వోలతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించే కలెక్టర్లతోపాటు ఈఆర్‌వోలు తమ స్థాయిలో పొలిటికల్ పార్టీ మీటింగ్‌లు ఏర్పాటు చేసి అప్ డేట్స్ అందించాలన్నారు. సమావేశం, వివరాలు, మినిట్స్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేస్తూ సీఈవో కార్యాలయానికి సమర్పిస్తామని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ తెలిపారు. అదనపు కలెక్టర్లు విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయాబ్ తహసీల్దార్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

వాహనాల తనిఖీని పరిశీలిస్తున్న ఎస్పీ రాజేశ్‌చంద్ర

కామారెడ్డి, మార్చి 13 : మద్యం తాగి ఎవరైనా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రాజేశ్‌చంద్ర హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా, నరసన్నపల్లి చౌరస్తా వద్ద గురువారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలు, మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తం చేయాలని కోరారు. లైసెన్స్, సక్రమంగా నంబర్లు లేకపోవడం, నంబర్లను తుడిచివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

హోలీ పండుగను ఆనందంగా జరుపుకోవాలి

జిల్లా ప్రజలు హోలీ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్పీ రాజేశ్‌చంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడుపొద్దని సూచించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఇతర సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పండుగ జరుపుకోవాలని తెలిపారు. ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలపై రంగులు చల్లొద్దని పేర్కొన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే 100 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

బాన్సువాడ/బాన్సువాడ రూరల్/నస్రుల్లాబాద్/గాంధారి/నిజాంసాగర్, మార్చి 13 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవితకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను నాయకులు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, పార్టీ నాయకులు మోచి గణేశ్, ఎర్రవట్టి సాయిబాబా, చాకలి మహేశ్, రమేశ్ యాదవ్, శివసూరి, అనిల్, జావిద్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడలోని ఎస్సీ వసతి గృహంలో కవిత జన్మదినం సందర్భంగా వార్డెన్ గంగసుధా, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో ఆది బసవేశ్వర ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మన్నె అనిల్, మమ్మయి లక్ష్మణ్, గంగారాం, సాయిలు తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్ మండలంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. నస్రుల్లాబాద్‌లోని బస్టాండు ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, పటాకులు కాల్చారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు. మైలారంలో విద్యార్థులకు ప్లేట్లు, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్, నాయకులు గణేశ్, నర్సింహులు గౌడ్, సాయిలు, సాయి, రాములు, గంగారాం, మోసిన్, భాస్కర్ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కవితను హైదరాబాద్‌లో కలిసినట్లు గాంధారి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యంరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం గురించి మాట్లాడినట్లు ఆయన పేర్కొన్నారు.

జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఉమ్మడి నిజామాబాద్ జడ్పీ మాజీ చైర్మన్ ధపెదర్ రాజు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉమ్మడి నిజామాబాద్ జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు, గాంధారి ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యంరావు

బాన్సువాడలో ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా కేకు కట్ చేస్తున్న షేక్ జుబేర్

బోర్లం ఆది బసవేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాన్సువాడ ఎస్సీ వసతి గృహంలో పెన్నులు, కంపాస్ బాక్స్‌ల పంపిణీ..

ఇస్రోజివాడిలో రైతు ఆత్మహత్య

కామారెడ్డి రూరల్, మార్చి 13 : రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో చోటు చేసుకున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇస్రోజివాడి గ్రామానికి చెందిన చెట్కూరి దేవయ్య(55) గురువారం ఉదయం తన పొలంలో నీరు పారించడానికి వెళ్తున్నట్లు చెప్పి ఇంట్లో నుంచి వెళ్లాడన్నారు. బావ కొడుకు 7 గంటల సమయంలో పొలానికి వెళ్లి చూడగా దేవయ్య చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నాలుగు ఏండ్లుగా దేవయ్య కడుపునొప్పితో బాధపడుతున్నాడని, ఎన్నో దవాఖానల్లో వైద్యం చేయించినా నయం కాలేదని, అందుకే ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చన్నారు. తన భర్త మృతికి ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని భార్య చెట్కూరి భాగవ్వ తెలిపింది. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

హత్య కేసులో నిందితుడికి జైలుశిక్ష

కామారెడ్డి, మార్చి 13 : హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు, రూ.10 వేల జరిమానా విధించినట్లు ఎస్పీ రాజేశ్‌చంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నాగిరెడ్డిపేట మండలం మాల్తుమ్మెదకు చెందిన కర్రె రామకృష్ణయ్య మరొక వ్యక్తి కర్రె రాజయ్యకు కొన్ని సంవత్సరాల నుంచి భూమికి సంబంధించిన గొడవలు ఉన్నాయని తెలిపారు. రామకృష్ణయ్యను కొట్టి హత్య చేశారని ఆయన కూతురు కర్రె బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సాక్ష్యాధారాలను పరిశీలించి విచారించగా కర్రె రాజయ్యను నేరస్తుడిగా రుజువైందని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.వీఆర్ ఆర్ వరప్రసాద్ నిందితుడికి జీవిత ఖైదుతోపాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసు సరైన పద్ధతిలో విచారణ చేపట్టిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

స్టూడెంట్ కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభం

మాట్లాడుతున్న జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్

భిక్కనూరు, మార్చి 13 : ప్రజలు, యువతలో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సౌత్ క్యాంపస్‌లో సోషల్ వర్క్ విభాగం, సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్టూడెంట్ సపోర్ట్ కౌన్సెలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు మానసిక ఆరోగ్యంపై అవగాహన, కౌన్సెలింగ్ కేంద్రం సౌత్ క్యాంపస్‌లో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ కో ఆర్డినేటర్ రాజేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణుడు రవి తేజ, జిల్లా మానసిక వైద్యాధికారి రమణ, ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు యాలాద్రి, నర్సయ్య, రమాదేవి, జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ రాహుల్, బాలికల హాస్టల్ వార్డెన్ లలిత, హరిత, నారాయణ, దిలీప్, కనకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

స్టాక్ రిజిస్టర్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో బషీరుద్దీన్

బాన్సువాడ రూరల్, మార్చి 13 : విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో బషీరుద్దీన్ ప్రిన్సిపాల్ ధనలక్ష్మీని ఆదేశించారు. బాన్సువాడ మండలం బోర్లం మైనార్టీ గురుకుల పాఠశాలను ఆయన గురువారం తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం వండిపెట్టిన భోజనం, కూరలు, స్టోర్ రూంలో నిల్వ ఉన్న స్టాక్ రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శులు సృజన్‌రెడ్డి, భరత్, పండరి తదితరులు ఉన్నారు.

జీబీపేట్‌లో..

బీబీపేట్, మార్చి 13 : మండలంలోని ఎంజేపీటీబీసీ హాస్టల్‌ను తనిఖీ చేసినట్లు తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు, కార్యక్రమంలో ఆర్ఐ రాము, హాస్టల్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్

బీబీపేట, మార్చి 13 : ఉపాధిహామీ పనులు కొలతల ప్రకారం చేయాలని ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్ అన్నారు. మండలంలోని ఇస్సానగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రామచంద్రపురంలో ఉపాధి హామీ పనులను గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో రజనీ, టీఏ వినయ్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

కామారెడ్డి, మార్చి 13 : జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. మొత్తం 38 సెంటర్లలో గురువారం పరీక్షలు నిర్వహించారు. మ్యాథమెటిక్స్ జువాలజీ పేపర్, హిస్టరీ పేపర్-1కు మొత్తం జనరల్ 7,130 మందికిగాను 6,915 మంది విద్యార్థులు హాజరయ్యారని, 215 మంది గైర్హాజరయ్యారని ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు. ఒకేషనల్ 1,293 మందికిగాను 1,192 మంది హాజరుకాగా 101 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

రేషన్ దుకాణం సీజ్

బిచ్కుందలో రేషన్ దుకాణం తనిఖీ చేస్తున్న ఆర్ఐ రవీంద్రనాథ్

బిచ్కుంద, మార్చి 13: మండల కేంద్రంలో ఉన్న 20వ నంబర్ రేషన్ దుకాణాన్ని ఆర్ఐ రవీంద్రనాథ్ గురువారం తనిఖీ చేశారు. 'నమస్తే తెలంగాణ' దిన పత్రికలో బుధవారం 'పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సదరు డీలర్‌కు సంబంధించిన మండల కేంద్రంలోని షాప్ నంబర్ 20తోపాటు గుండెకల్లూర్ గ్రామంలోని రేషన్ షాపును తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని రేషన్ షాపును తనిఖీ చేయగా లబ్ధిదారులకు అందించాల్సిన 27 క్వింటాళ్ల 36 కేజీలు, గుండెకల్లూర్ గ్రామంలోని రేషన్ షాపులో 36 క్వింటాళ్ల 66 కేజీల బియ్యం తక్కువగా వచ్చాయని తెలిపారు. సదరు డీలర్ నుంచి షాపులను స్వాధీనం చేసుకొని అతడిపై 6ఏ కేసు నమోదు కోసం పై అధికారులకు నివేదిక పంపించామని ఆర్ఐ పేర్కొన్నారు.

ప్రభుత్వ దవాఖాన తనిఖీ

సిబ్బందితో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

మద్నూర్, మార్చి13 : మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను సబ్‌కలెక్టర్ కిరణ్మయి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ దగ్గర అపరిశుభ్రంగా ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించని వైద్యులపై చర్యలు తీసుకుంటామని, రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. దవాఖాన మొత్తం కలియతిరిగి రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఆమెవెంట తహసీల్దార్ ముజీబ్, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డి డీఎస్పీ బదిలీ

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 13: ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు బదిలీ అయ్యారు. ఈ మేరకు పోలీసు ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్లారెడ్డి డీఎస్పీగా రెండేండ్ల తొమ్మిది నెలలు విధులు నిర్వహించిన శ్రీనివాసులు హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయనున్నారు. ఆయన స్థానంలో సూర్యాపేట సైబర్ డీఎస్పీగా ఉన్న శ్రీనివాస్‌రావు విధుల్లో చేరనున్నట్లు సమాచారం.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, DARAVASTHU MERA LALITHA (Old Name) W/o. DARAVASHTHU MOHAN R/o.H.No:1-9/1,Vill&Mdl:Kammarpally Dist:Nizamabad. T.G. Changed My Name as **DARAVASTHU LALITHA** (New Name) My Husband Passport No : M 5798556
NTZ- 338536

CHANGE OF NAME

★I, DARAVASTHU MERA MOHAN (Old Name)S/o DARAVASHTHU GANGARAM R/o.H.No:1-9/1,Vill&Mdl:Kammarpally Dist:Nizamabad. T.G. Changed My Surname/Name as **DARAVASHTHU MOHAN** (New Name)My Passport No : M 5798556
NTZ- 338534

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఘనంగా హోలీ పండుగ సంబురాలు

ఎల్లారెడ్డిరూరల్/నాగిరెడ్డిపేట/లింగంపేట/బాన్సువాడ/భిక్కనూరు/ నిజాంసాగర్, మార్చి 13: ఎల్లారెడ్డి పట్టణంలో చతుర్దశి కామదహనంతో హోలీ సంబరాలు ప్రారంభమయ్యాయి. కాముని కంత వద్ద పిడకలు, కట్టెలతో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వేదపండితుడు ప్రణయ్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి కామదహనం ప్రారంభించారు. నాగిరెడ్డిపేట మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో హోలీ పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. చిన్నలు, పెద్దలు ఒకరికి ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. లింగంపేట మండలంలోని ఐలాపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హోలీ సంబురాలు నిర్వహించారు. సంబురాల్లో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగులు చల్లుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం దామోదర్, ఉపాధ్యాయులు శివనంద, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో పండుగను ఘనంగా జరుపుకున్నారు. బాన్సువాడ పట్టణంలోని పాత బాన్సువాడలో హోలీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. పాత బాన్సువాడలోని గూడెం గల్లీ, చమాన్ వద్ద యువకులు కోలాటం ఆడారు. భిక్కనూరులోని చైతన్య స్కూల్‌లో హోలీ సంబురాలు నిర్వహించారు. మహ్మద్‌నగర్ మండలం కోమలంచ గ్రామంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. నిజాంసాగర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐలాపూర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన హోలీ సంబురాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

జలాల్‌పూర్‌లో హోలీ ఆడుతున్న మహిళలు, చిన్నారులు, యువకులు

దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ

ఎల్లారెడ్డిరూరల్, మార్చి 13: దివ్యాంగ చిన్నారులకు ఎల్లారెడ్డి పట్టణంలోని భవిత భవనంలో గురువారం ఫిజియోథెరపీ శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎనిమిది మంది చిన్నారులకు ఫిజియోథెరపిస్ట్ అరుణ్‌కుమార్ చికిత్స చేశారు. కార్యక్రమంలో ఐఈఆర్పీ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ నీటి విడుదల

నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి యాసంగి పంటలకు 5వ విడుత నీటి విడుదల

నిజాంసాగర్, మార్చి 13 : నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి గురువారం సాయంత్రం నీటిని విడుదల చేశారు.యాసంగి పంటల కోసం ఐదో విడుత నీటిని విడుదల చేసినట్లు జిల్లా ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ టి. శ్రీనివాస్ తెలిపారు. హోలీ సందర్భంగా ప్రజలు కాలువ పరిధిలోకి స్నానాలు చేయడానికి వెళ్లవద్దని హెచ్చరించారు. ఆయకట్టు రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రతి కూలీకి పని కల్పించాలి

లింగంపేట, మార్చి 13: ఉపాధి హామీ పథకంలో ప్రతి కూలీకి పని కల్పించాలని ఎంపీడీవో నరేశ్ సూచించారు. మండలం ముస్తాపూర్ గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను గురువారం పరిశీలించారు. గ్రామంలోని ప్రతి కూలీ పనికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు. కూలీలు పనులు చేస్తున్న చోట సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. నర్సరీలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి, కూలీలు ఉన్నారు.

ఘనంగా బొల్లారం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

నాగిరెడ్డిపేట, మార్చి13: బొల్లారం ఉన్నత పాఠశాలలో గురువారం వార్షికోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, నాటికలు అలరించాయి. ఈ సందర్భంగా ఇన్‌చార్జి హెచ్ఎం బాలాజి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను పొంది ఉన్నతస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 13: పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ హరికిషన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బాన్స్‌వాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మోతి బిందు నిర్ధారణ శిబిరం నిర్వహించామన్నారు. శిబిరంలో 46మందికి పరీక్షలు చేసి, 8 మందికి మోతిబిందు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ కోసం బాన్సువాడ లయన్స్ దవాఖానకు రిఫర్ చేశామన్నారు. 22మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి వారికి కంటి అద్దాలు రాసి ఇచ్చామన్నారు. ఇద్దరికి పై చికిత్స కోసం హైదరాబాద్ సరోజినీదేవి కంటి దవాఖానకు రిఫర్ చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రవీంద్రమోహన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

నల్లమడుగు గ్రామ రహదారి వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై

లింగంపేట,మార్చి13: మండలంలోని నల్లమడుగు గ్రామ రహదారిపై స్థానిక పోలీసులు వాహనాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లు పరిశీలించి వెంటనే చెల్లించాలని సూచించారు. చాలన్లు చెల్లించకుంటే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ వినియోగించాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా తిరుగుతున్న 10 మందికి జరిమానా విధించినట్లు ఎస్సై వెంకట్‌రావు తెలిపారు. ఎస్సై వెంట సిబ్బంది శంకర్, హమేద్, మదన్‌లాల్ తదితరులు ఉన్నారు.

పోచారం వద్ద..

నాగిరెడ్డిపేట, మార్చి13: మండలంలోని జిల్లా సరహద్దు గ్రామం పోచారం వద్ద గురువారం ఎస్సై మల్లారెడ్డి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలకు జరిమానా విధించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విండో చైర్మన్

గాంధారి, మార్చి 13: మండల కేంద్రంలోని ఏఎంసీ ఆవరణలో గాంధారి సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని విండో చైర్మన్ పెద్దబూరి సాయికుమార్, ఏఎంసీ చైర్మన్ పరమేశ్ కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శనగపంటను సాగు చేసిన రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ ఉద్దల్‌సింగ్, విండో డైరెక్టర్లు తాడ్వాయి సంతోష్, దొల్లు సాయులు, గణపతిరావు, మాజీ సర్పంచ్ సంజీవ్, మాజీ ఎంపీటీసీ తూర్పు రాజు, ఏఈవో సూర్యప్రకాశ్, విండో కార్యదర్శి గాండ్ల సాయులు, సాయిరాం పాల్గొన్నారు.

ఆటో ఢీ : వృద్ధుడి మృతి

ఎల్లారెడ్డిరూరల్, మార్చి 13: వెనుకనుంచి వచ్చిన ఆటో ఢీ కొట్టడంతో వృద్ధుడు మృతి చెందిన ఘటన ఎల్లారెడ్డి పట్టణంలో గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై బొజ్జ మహేశ్ తెలిపిన ప్రకారం.. మండల పరిధిలోని సఫ్లల్‌పూర్ గ్రామానికి చెందిన గడ్డం పోచయ్య (64) పట్టణానికి వచ్చి పని ముగించుకొని గాంధీచౌక్‌లో నడుచుకుంటూ వెళ్తున్నాడు. వెనుక నుంచి వచ్చిన ఆటో పోచయ్యను ఢీ కొట్టడంతో ముక్కులో నుంచి రక్తం వచ్చి గాయాలయ్యాయి. వెంటనే ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించగా వైద్యులు హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మెదక్ వద్ద మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డివైడర్‌ను ఢీకొన్న స్కూటీ : ఒకరి మృతి

రామారెడ్డి (సదాశివనగర్), మార్చి 13 : ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని ఒకరు మృతిచెందిన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. ఎస్సై రంజిత్ కథనం ప్రకారం.. భిక్కనూరు మ